సంపుటి - 5 ఫిబ్రవరి - 2022 సంచిక - 8

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................3

కుటుంబము..................................................6

కరోనా -మనం ...............................................8

బైబిల్ దర్శనం ............................................10

పునీత మరియ గోరెట్టి ..................................12

శుభవచనం బైబిల్ క్విజ్.................................15

ఇంద్రధనుస్సు...............................................17

ఏంజెల్స్ కార్నర్.............................................18

యువస్పందన...............................................19

బైబిల్ దృశ్యమాలిక.......................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు..................23













**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

| | |
|---|---|
| ఫాదర్ సిజో | ఫాదర్ ప్రిన్స్ |
| సిస్టర్ హృదయ ASMI | సిస్టర్ క్రిస్టీన CMC |
| Mr. M. సత్యం | Mr. J. లూర్థు స్వామి |
| Mrs. K. శ్రీలత | Mr. కిరణ్ కుమార్ రెడ్డి |

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

"ప్రేమ నిష్కపటమైనదై ఉండవలెను. చెడును
ద్వేషించి, మంచిని అంటిపెట్టుకొని ఉండుడు.
ఒకరిని ఒకరు సోదరభావముతో ప్రేమించుకొనుడు.
ఒకరిని ఒకరు గౌరవించుకొనుటకై త్వరపడుడు"

(రోమీ 12,9-10)

**నవంబర్ నెల**

**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి

ఏస్మూరి మీన, జెండావెంకటాపూర్

రెండవ బహుమతి

ఓ. స్వరూప, బెల్లంపల్లి

మూడవ బహుమతి

జి. స్వరూపరాణి, బట్వాన్‌పల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

**నవంబర్ నెల**

**ఇంద్రధనుస్సు విజేతలు**

మొదటి బహుమతి

జేమ్స్ (అక్షయ), జెండావెంకటాపూర్

రెండవ బహుమతి

రిషిత్, ఆదిలాబాద్

మూడవ బహుమతి

బి. రక్షిత, మంచిర్యాల

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

# తండ్రి గారి సందేశం....



## దైవ వాక్కు క్రైస్తవ జీవనములో

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

క్రైస్తవ జీవనములో దైవవాక్కు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. యేసు ప్రభువు కాలం నుండి నేటి వరకు విశ్వాసాన్ని వ్యాపింప చేయడానికి, దాన్ని కాపాడడానికి దైవవాక్కు దోహదపడింది. క్రైస్తవుల జీవితంలో విశ్వాసాన్ని దృఢపరచడంలో దైవవాక్కునకు చాలా ముఖ్యమైన స్థానం ఉంది. దైవవాక్కు నందు ఎదగాలంటే మూడు విషయాలను మనం గుర్తుంచుకోవాలి.

**1. దైవవాక్కును పఠించాలి.**

"పరిశుద్ధ గ్రంథాన్ని గురించిన అజ్ఞానం క్రీస్తును గురించిన అజ్ఞానమే" అన్నారు పునీత జెరోం గారు. కావున యేసు ప్రభువును తెలుసుకోవడం కోసం దైవవాక్కును పఠించడం అవసరమే. వాస్తవానికి మనిషిగా అవతరించిన దేవుని వాక్కు యేసు ప్రభువు. ఎందుకనగా యోహాను గారు అంటున్నారు. "ఆదిలో వాక్కు ఉండెను. ఆ వాక్కు దేవునిలో ఉండెను. ఆ వాక్కు దేవుడై ఉండెను" మరియు "ఆ వాక్కు మానవుడై మన మధ్య నివసించెను" (యోహాను 1:1,14). ఈ కారణం చేత యేసు ప్రభువును కనుకోవడానికి, తెలుసుకోవడాన్ని అరుదైన ఒక మార్గము పవిత్ర గ్రంథ పఠనం. అనుదినం దైవ వాక్కును పఠించేవారు క్రీస్తు ప్రేమలో ఎదుగుతూ ఉంటారు.

ఒక విధంగా చెప్పాలంటే దైవ వాక్కును మనం అనుదినం భుజించాలి. యావే దేవుడు యెహెజ్కేలు ప్రవక్తను పిలిచినప్పుడు అతనికి చెప్పారు. "నరపుత్రుడా! నేను నీకిచ్చు ఈ గ్రంథపు చుట్టను భుజించి దీనితో కడుపు నింపుకొనుము" (యెహెజ్కేలు 3,3). యావే దేవుడు చెప్పినట్లు ప్రవక్త చేశాడు (యెహెజ్కేలు 3,3). యిర్మీయా ప్రవక్త కూడా దేవుని వాక్కులను భుజించి గొప్ప ఆనందాన్ని అనుభవించారు (యిర్మీయా 15,16). ఈ విధంగా మనం కూడా దేవుని వాక్కును అనుదినం పఠించి శక్తిని పొందాలి.

**2. దైవ వాక్కును పాటించడం**

పఠించిన వాక్కులను మన జీవితంలో పాటించినప్పుడే అవి ఫలాన్నిస్తాయి. పునీత యాకోబు గారు అంటున్నారు. ''వాక్యమును కేవలము వినుటయేనని ఆత్మవంచన చేసికొనకుడు. దానిని ఆచరింపుడు'' (యాకోబు 1,22). కావున దైవ వాక్కులను పాటించడం చాలా అవసరం. "విని మరచుట కాక దానిని అనుసరించువాడు దేవుని దీవెనలను పొందును" (యాకోబు 1,25). దైవ వాక్కును ఆలకించడం, చదవడం చాలా సులభం, కాని ఆచరించడం కష్టంతో కూడుకున్న పని. యేసు ప్రభువు చెప్పారు. "దేవుని వాక్కును ఆలకించి దానిని

పాటించువారు మరింత ధన్యులు" (లూకా 11,28). దైవ వాక్కును పాటించడం దైవ ప్రేమకు నిదర్శనం కూడా. యేసు ప్రభువు అన్నారు. "నన్ను ప్రేమించువాడు నా మాటను పాటించును" (యోహాను 14,23). ఇందువలన పఠించిన దైవవాక్కును శ్రద్ధా పూర్వకంగా పాటించాలి.

**3. దైవ వాక్కును ప్రకటించాలి**

దైవ వాక్కునందు క్రైస్తవుల జీవితం పరిణతి చెందేది పఠించి, పాటించిన వాక్కును ఇతరులకు ప్రకటించినప్పుడే. సువార్తను ప్రకటించడం అందరి బాధ్యత. పునీత పౌలు గారు అంటున్నారు. "సువార్తను బోధింపకున్నచో నా పరిస్థితి ఎంతో దారుణమగును" (1 కొరింతీ 9,16). యేసు ప్రభువు నుండి మనం విన్న విషయాలను మనం ఇతరులకు బోధించాలి. సువార్తను బోధించడం గురువుల, అమ్మగార్ల, ఉపదేశుల బాధ్యత మాత్రం కాదు. విశ్వాసులందరు సువార్తీకులే! అపోస్తలుల కార్యము 8వ అధ్యాయం వివరిస్తున్నట్లు యేసు ప్రభువు పునరుత్థానం తరువాత పలుచోట్ల సువార్త ప్రచారం చేసినది సామాన్య విశ్వాసులే. అపోస్తలుల కార్యములు 8,4 వివరిస్తుంది. "చెల్లా చెదరై పోయిన విశ్వాసులు సువార్తను ఎల్లెడల బోధించుచుండిరి" (అపోస్తలుల కార్యములు 8,4). ఈ విధంగా మనం కూడా మన ప్రాంతములో సువార్త ప్రచారం చేయాలి. ఇంకా చాలా మందికి యేసు ప్రభువు గురించి తెలియదు, వారు సువార్త వినలేదు. వారికి దేవుని వాక్కును వినిపించడం మన బాధ్యత. ఎందుకంటే "వినుట వలన విశ్వాసం కలుగును. వినుట క్రీస్తును గూర్చిన వాక్కు వలన కలుగును" (రోమీ 10,17). అందువలన మనం పఠించిన, పాటించిన దైవవాక్కును ప్రకటించాలి కూడా.

ఈ విధంగా దేవుని వాక్కులో ఎదుగడానికి మనం ప్రయత్నిద్దాం. దైవ వాక్కును పఠించి, పాటించి, ప్రకటిద్దాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

**"నీవు భయపడకుము, నేను నీకు తోడై యుందును. నీవు బెదరకుము, నేను నీకు దేవుడను. నేను నీకు బలము నొసగి నిన్ను ఆదుకొందును. నా శక్తితో నిన్ను కాపాడుదును"**

**(యెషయా 41,10)**

**డిసెంబర్ నెల**
**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి
**ప్రవళిక, బెల్లంపల్లి**
రెండవ బహుమతి
**ఎస్. దేవదాస్, నిర్మల్**
మూడవ బహుమతి
**బి. శేకర్, చంద్రపల్లి**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

**డిసెంబర్ నెల**
**ఇంద్రధనుస్సు విజేతలు**

మొదటి బహుమతి
**మధునిక, ఇంద్రవెల్లి**
రెండవ బహుమతి
**దీప్తి, జెండావెంకటాపూర్**
మూడవ బహుమతి
**రిషికేష్, బెల్లంపల్లి**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

## నోవెల్ కరోనా వైరస్ (కొవిడ్–19) నుండి విడుదల కొరకు ప్రార్థన

మహాకృపాసంపన్నుడైన పరమతండ్రి, మీరు ఈ లోకమంతటిపై, మానవులందరిపై మీ ప్రేమను కుమ్మరిస్తున్నారు. అందరిపై ప్రత్యేకముగా అనారోగ్యముతో బాధపడుతున్న వారిపై మీ అనుగ్రహములను కురిపిస్తున్నారు. ఓ ప్రభువా, కరోనా వైరస్ సోకిన వారిని మీకు సమర్పించి ప్రార్థిస్తున్నాము. “అతడు పొందిన దెబ్బల ద్వారా మనకు ఆరోగ్యము చేకూరెను” అన్న వాక్యమును ఆధారముగా చేసికొని మీ సన్నిధిలో మొరపెడుతున్నాము. మా కన్నీటి మొరను ఆలకించండి. కరోనా వైరస్ సోకిన వారిపై మీ దయగల హస్తమును చాపండి. వారిని స్వస్థపరచండి. ఈ వైరస్ సోకిన వారిని, దానికి బలైపోతున్న వారి కుటుంబాలను ఓదార్చండి. రోగులకు చికిత్సనందిస్తున్న వైద్యులను, వారికి సహాయం చేస్తున్న వారిని, ప్రభుత్వ యంత్రాంగమును దీవించండి. ఈ వైరస్‌కు మందును కనుగొనుటకు చేసే పరిశోధనలను, అన్ని ప్రయత్నాలను ఫలవంతం చేయండి. ప్రపంచమంతటిపై మీ స్వస్థత వరమును జడివానలా కురిపించండి. ఈ వైరస్ మాకు సోకకుండా ఉండుటకు మీ సంరక్షణను మాకు దయచేయండి. ఈ ప్రార్థనను పరమవైద్యుడైన యేసు క్రీస్తు నామమున వేడుకుంటున్నాము. ఆమెన్.

**1 పరలోక జపం, 1 మంగళవార్త జపం, 1 త్రిత్వ స్తోత్రం**



# కుటుంబము

1. "సోదరులెల్లరును కూడి ఐకమత్యముతో జీవించుట చాలా మంచిది. చాలా రమ్యమైనది" (కీర్తన 133,1)

2. "తండ్రులారా! మీ పిల్లల కోపము రేపక వారిని క్రమశిక్షణలోను, ప్రభువు బోధనలోను పెంచుడు" (ఎఫెసీ 6,4)

3. "మీ తల్లిదండ్రులను గౌరవింపుడు. అట్లయిన మీ దేవుడయిన యావే మీకు ప్రసాదించిన దేశములో చిరకాలము జీవింతురు" (నిర్గమ 20,12)

4. "మనుమలు వృద్ధులకు గౌరవము, కుమారులకు తండ్రులే గౌరవము" (సామెతలు 17,6)

5. "తల్లిదండ్రులను గౌరవింపుము. నిన్ను నీవు ప్రేమించుకొనునట్లే నీ పొరుగు వానిని నీవు ప్రేమింపుము" (మత్తయి 19,19)

6. "ఎవడైనను మరియొకని మీద ఏదో ఒక మనస్తాపము కలిగి ఉన్న యెడల ఒకనిని ఒకడు సహించుచు క్షమింపవలెను. మిమ్ములను ప్రభువు క్షమించినట్లుగానే మీరు ఒకరినొకరు క్షమింపవలెను" (కొలొస్సీ 3,13)

7. "బాలునికి తాను నడువవలసిన మార్గమును గూర్చి బోధించినచో పెరిగి పెద్దవాడైన పిదపగూడ ఆ త్రోవను విడనాడడు" (సామెతలు 22,6)

8. "పుత్రులు ప్రభువు ఇచ్చు వరము. తనయులు దేవుని బహుమానము. యవ్వనమున పుట్టిన కుమారులు వీరుని చేతిలోని బాణములవంటివారు. అట్టి బాణములతో తన అమ్ములపొదిని నింపుకొనువాడు ధన్యుడు. నగరద్వారమువద్ద శత్రువులు తారసిల్లినపుడు అతడు పరాజయమునొందడు" (కీర్తన 127,3-5)

9. "బిడ్డలారా! మీరు మీ భార్యలను ప్రేమింపుడు. వారిపట్ల కఠినముగా ప్రవర్తింపకుడు" (కొలొస్సీ 3,20)

10. "భర్తలారా! క్రీస్తు శ్రీసభను ఎట్లు ప్రేమించి దానికొరకై తన ప్రాణములు అర్పించెనో, మీరును మీ భార్యలను అట్లే ప్రేమింపుడు" (ఎఫెసీ 5,25)

11. "తల్లిదండ్రులారా! మీరు మీ పిల్లలకు కోపము పుట్టింపకుడు. ఏలయన, వారికి అధైర్యము కలుగవచ్చును గదా!" (కొలొస్సీ 3,21)

12. "కుమారా! నీ తండ్రి ఉపదేశమును ఆలింపుము. నీ తల్లి బోధను పాటింపుము" (సామెతలు 6,20)

13. "ఎవరైనను తన బంధువులను గూర్చి, అందును విశేషించి తన కుటుంబమును గూర్చి శ్రద్ధ వహింపనిచో అతడు ఈ విశ్వాసమును విడనాడినట్లే. అట్టివాడు అవిశ్వాసికంటెను చెడ్డవాడు"
(1 తిమోతి 5,8)

14. "నరుడు తన తల్లిదండ్రులను విడనాడి ఆలికి హత్తుకొనిపోవును. వారిరువురు ఏక శరీరులగుదురు" (ఆది 2,24)

15. "ఒకరిని ఒకరు సోదరభావముతో ప్రేమించు కొనుడు. ఒకరిని ఒకరు గౌరవించుకొనుటకై త్వరపడుడు" (రోమీ 12,10)

16. "వారిరువురు భిన్న శరీరులు కాక, ఏక శరీరులైయున్నారు. దేవుడు జతపరచిన జంటను మానవమాత్రుడు వేరుపరుపరాదు" (మత్తయి 19,6)

17. "దూబారా ఖర్చులతో సంసారమును నాశనము చేసికొనువానికి ఏమియు మిగలదు. అవివేకి జ్ఞానికి దాసుడు అగును" (సామెతలు 11,29)

18. "నీవు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అట్లు చేసినచో నీవును నీ కుటుంమును రక్షింప బడుదురు" (అపోస్తలుల 16,31)

19. "ఆ కారణము వలననే ఆ తండ్రికి నేను మోకరిల్లుచున్నాను. దివియందలి, భువియందలి ప్రతికుటుంబము తన నిజమైన నామమును ఆ తండ్రి నుండియే పొందుచున్నది" (ఎఫెసీ 3,14-15)

20. "ద్వేషముతో వడ్డించిన మెరుగైన మాంసాహారము కంటె ప్రేమతో పెట్టిన కందమూలములు మేలు" (సామెతలు 15,17)

**"ప్రభువు మంచివాడు. అతడు తన ప్రజలను ఆపదల నుండి కాపాడును. తనను నమ్మువారిని ఆదుకొనును"**

(నహూము 1,7)



# కరోనా - మనం

విలాప వాక్యములు 3 అధ్యాయం 21-26వ వచనం వరకు చదువుదాం. నిజానికి ఇశ్రాయేలియుల దుస్థితి చూసి, వారు దేవునికి దూరం అవడాన్ని చూసి యిర్మియా ప్రవక్త విలపిస్తు వ్రాసినదే ఈ విలాప వాక్యములు (గీతము). ప్రపంచము ఒక "రాట్ రేస్" లో ఇరుక్కుపోయినప్పుడు "ర్యాట్‌రేస్" అనే ఇంగ్లీష్ పదం మీకు అర్థం కావాలంటే ఇంట్లో ఎలుకను చంపడానికి లేదా దాన్ని పట్టుకోవడానికి ఎప్పుడైనా ప్రయత్నం చేయండి. మీ చేతిలో కర్రను పట్టుకొని దాని కోసం మీరు వెదకుతుంటే అది మీ మీదికే వస్తుంది. ఎందుకంటే ప్రాణభయంతో అది కళ్ళు మూసుకొని పరిగెడుతుంది. అది ఎటు పోతుందో దానికే తెలియదు. భయాందోళనలో దానికి దిశానిర్దేశం ఉండదు. ఈ రోజు ప్రపంచంలో వేళం వెర్రిలాగా పరిగెడుతున్న ప్రజానీకాన్ని ఒక సారి చూడండి. వాళ్ళనాపి, వారి జీవన పరమార్థం ఏమిటో అడిగి చూడండి. వాళ్ళ గురి, గమ్యం వాళ్ళకు తెలియదు. డబ్బు సంపాదించారు, తరువాత ఏంటి? ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరు పుడతారు. వయసుకు రాగానే పెళ్ళి చేసుకుంటారు. పిల్లల్ని కంటారు ఉద్యోగమో, వ్యాపారమో చేస్తారు. సెటిల్ అవుతారు. మళ్ళీ పిల్లల్ని, తను ఏ దిశ గుండా వచ్చాడో, ఏ పరంపర గుండా వచ్చాడో, ఏ ప్రవాసనం గుండా వెళ్ళాడో అలాగే ఆ పిల్లలు వెళ్ళాల్సిందే! ఇది ఒక సైకిల్! మానవ జీవితమంటే ఇదేనా? ప్రపంచంలో ఏ జీవికూడ "తను ఎవరు?'' అని ఆలోచించదు. మనిషి ఒక్కడే ఆలోచిస్తాడు. ప్రపంచంతో ఏ జీవి కూడ భగవంతున్ని గురించి ఆలోచించదు. మనిషి ఒక్కడే ఆలోచిస్తాడు. బహుశ కరోనా వైరస్ మనకు ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. నేర్చుకున్న వాడు ధన్యుడు. నేర్చుకోనివాడు

ఇంకా దౌర్భాగ్యుడే! అది ఒక చిన్న పురుగు. అది జీవి అవునా, కాదా అన్నది కూడ ఇంకా తెలియదు. కాని, అది ఒక పరాన్న జీవి. అది దానంతట అది బ్రతక లేదు. దానికి నువ్వో, నేనో కావాలి. అంత సూక్ష్మ జీవి, అర్థ జీవి ప్రపంచాన్ని గడగడలాండిచింది. బైబుల్‌లో యేసు ప్రభు ఒక చక్కటి ఉపమానాన్ని చెప్పారు. ఒకడు ధనాన్ని సంసాదించి, సంపాదించి, ధాన్యాన్ని సమకూర్చుకొని కూర్చుకొని ఉన్న గోడన్లు, సరిపోక ఇంకా పెద్ద గోడౌన్లు కట్టిస్తాడు. ఆ ఉపమానాన్ని ముగిస్తు యేసు ప్రభు "వెఱ్ఱివాడా, ఈ రాత్రికి నీ ప్రాణాన్ని తీసుకుంటే ఏం చేస్తావ్?" ఆ సీను మళ్ళీ రిపీట్ అయింది. కరోనా వైరస్ వచ్చినప్పుడు, వెర్రి వాళ్ళలారా కరోనా మిమ్ముల్ని అడుగుతుంది. పాఠాలు నేర్చుకున్నారా? దేవుడు పాఠాలు నేర్పించడం మొదలు పెడితే నేర్చుకోకుండా ఉండడం కష్టం. నేర్చుకోకుంటే నష్టం. అందుకనే దైవస్పృహ చాలా అవసరం. ఈ రోజుల్లో జీవితం యాంత్రికంగా మారిపోయింది. ఒక యంత్రానికి, మనిషికి చాలా తేడా ఉంది. ఒక రచయిత అంటాడు. ప్రపంచంలోని ప్రతి మనిషికి దైవస్పృహ ఉంది అని. మనం కొండల్లో, అడవుల్లో జీవించే అనాగరికుల్ని చూసినా చెట్టునో, పుట్టనో చివరికి చిన్న దీపాన్నో దైవంలా మొక్కుతాడు. దేవుని గురించిన స్పృహ, తన గురించిన స్పృహ ఒక్క మనిషికే సొంతం. అలాంటి మనిషి ఒక యంత్రంలా మారిపోతే, భార్యను పట్టించుకో లేనంతగా "లాప్‌టాపే" మరో భార్య అయితే, డబ్బు సంపాదనే యావగా మారిపోతే, అసలు మనుషులంగా మనం ఎటూ పోతున్నాం? కరోనాను దేవుడు పంపకపోయి ఉండవచ్చు కాని అది వస్తుంటే దాన్ని ఆపలేదు. ఎందుకు? బహుశ పాఠాలు నేర్చుకుంటామని. ఇస్రాయేలియులు 40 సంవత్సరాలు అరణ్యంలో గింగిరాలు తిరిగారు. కాదేషు భర్ని అనేది కనాను దేశానికి చాలా దగ్గరగా ఉంటుంది. రెండు సంవత్సరాల్లో కాదేషుకు వచ్చారు వాళ్ళు. కాని దేవునికి అవిధేయత చూపించారు వాళ్ళు. వాళ్ళు దేవుని స్పృహలో బ్రతకలేదు. ఇరువైనాలుగు గంటలు ఏం తిందామా? ఏం త్రాగుదామా? అనే ఆలోచనే దేవుడు మన్నాను కురిపిస్తే అందరు వాళ్ళ గుడిసెల్లో కూర్చొని ఏడ్చారు మాంసం దొరకలేదని, రెండు సంవత్సరాల్లో దేవుడు తీసుకెల్తానన్న దేశానికి చాల దగ్గరికి వెళ్ళిపోయారు. పాలు, తేనే ప్రవహించే దేశం.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

"నీవు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అట్లు చేసినచో నీవును నీ కుటుంబమును రక్షింపబడుదురు"

(అపోస్తలుల కార్యములు 16,31)

# మార్కు సువార్త ధ్యానములు



## 1. ఉపోద్ఘాతము - 1,1-13

### 1.1 నామము / శీర్షిక - 1.1

మార్కు తాను రాసిన సువార్తను 'దేవుని కుమారుడగు యేసుక్రీస్తు సువార్తగా నామకరణము చేశాడు. ఈ విధముగా నామకరణము చేయుట ద్వారా, తాను ఏమి రాస్తున్నాడో ముందుగానే సూచిస్తున్నాడు. యేసును క్రీస్తుగ సంభోదించుట ద్వారా, యేసును అభిషిక్తునిగా అంగీకరించాడు. 'క్రీస్తు' అనేది మెస్సయాకు పర్యాయపదము. ఈ యేసే ఇస్రాయేలీల ప్రజలకు ప్రవక్తల ద్వారా వాగ్దానము చేయబడిన క్రీస్తు, మెస్సియా. ఇది తొలినాటి క్రైస్తవుల విశ్వాసం. అందుకే ఆయనను యేసు క్రీస్తుగా, దేవుని కుమారుడిగా మార్కు సంబోధించాడు, తన ప్రగాఢ విశ్వాసము వ్యక్తం చేశాడు. ఈ విధమైన నామకరణమును గ్రంథానికి ఆవిష్కరించడం ద్వారా యేసు క్రీస్తు ఆత్మచే అభిషేకించబడి, జీవంతో లేపబడిన దేవుని కుమారుడని తన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాడు. ఆ యేసు క్రీస్తు గూర్చిన విషయములనే రాస్తున్నాడన్న విషయాన్ని సూచిస్తున్నాడు. గ్రంథ ఆరంభములో వ్యక్తము చేసిన ఈ విశ్వాసమునే మార్కు మరల గ్రంథ మధ్యభాగములో పేతురు విశ్వాస ప్రకటన యందు (8,29), పతాక స్థాయి అయిన స్లీవ మరణమందు రోమను శతాధిపతి ద్వారా (15,39) మార్కు వ్యక్తపరుస్తాడు.

### 1.2 యోహాను సందేశము 1,2-8

గ్రంథ నామకరణము తరువాత మార్కు బప్తిస్మ యోహానును పరిచయం చేస్తున్నాడు. తొలినాటి క్రైస్తవ సంఘములలో బప్తిస్మ యోహానును గూర్చి కొన్ని అపోహాలుండేవి. ఆయనను యేసు క్రీస్తుతో సరిసమానముగా భావించేవారు. అందుకే ముందుగ

ఈ అపోహలకు తొలగించి బప్తిస్మ యోహాను పాత్రను మార్కు ఇక్కడ వివరిస్తాడు.

బప్తిస్మ యోహాను యేసును 'క్రీస్తుగా - మెస్సయాగా' తెలియజేయువాడు. పాత నిబంధన గ్రంథములోని ఆఖరి ప్రవక్త. మలాకి ప్రవచనములో సూచించబడిన వార్తాహరుడు, (మలాకి 3,1). యెషయా ప్రవక్త తెలియచేసిన 'ఎడారిలో గొంతెత్తి పలుకు స్వరము' (యెషయా 40,3). యోహాను ధరించిన ఒంటె రోమముల వస్త్రములు, తోలుపట్టి, ఆహారమైన పుట్టుక తేనె, పరివర్తనకై ఆయనిచ్చే పిలుపు ఆనాడు ప్రజలు ఎదురుచూస్తున్న 'ఏలియా'గ పరిచయం చేస్తాయి. (2 రాజులు 1,8). యోహాను ఎడారిలో ప్రకటించే పరివర్తన పిలుపు కేవలము పాపము నుండి వైదొలగుటకు మాత్రమే కాదు దేవుని వైపు మరలుటకు అది ఒక నూతన దృక్పథము. అప్పుడే అది నిజమైన పరివర్తనా స్నానమగుతుంది. మొదటి నుండే మార్కు క్రీస్తు ముందు యోహాను గారి క్రింది స్థాయిని తెలియజేస్తున్నాడు. యోహాను ఇచ్చే నీటి స్నానము ప్రజలకు యేసు క్రీస్తు ఇవ్వబోయే ఆత్మస్నానమునకు సిద్ధము చేయును.

సువార్తను అనుభవపూర్వకముగ తెలుసుకొనుటకు మనము భవిష్యత్తు వైపు సృష్టిని సారించాలి. భవిష్యత్తులో క్రీస్తు ద్వారా రాబోయే రక్షణ మహిమవైపు దృష్టిని సారించాలి. మన హృదయాలను అందుకు సిద్ధము చేసుకోవాలి. మనము కేవలము పాపము నుండి వైదొలగుట మాత్రమే కాదు, క్రీస్తు వైపు మరలాలి. క్రీస్తును మనలో ప్రతిష్టించుకోవాలి.

**1.3 యోర్దాను నదిలో యేసు బప్తిస్మము - 1,9-11**

యేసు బప్తిస్మము యేసు నిజస్వరూపమును, ఆయన అధికారమును ధృవపరుస్తుంది. యోహాను తన బోధన ద్వారా సూచించిన క్రీస్తు నిజస్వరూపమును దేవుడు బప్తిస్మము ద్వారా ధృవపరుస్తున్నాడు. నజరేతు యేసు దేవుని కుమారుడని ధృవపరుస్తున్నాడు. పరమండలము తెరువబడుట, పావుర రూపంలో ఆత్మ దిగిరావటం, దివ్యవాణి సందేశం యేసును 'దేవుని ప్రియమైన కుమారుడిగా' దేవుడే తన ఈ క్రియల ద్వారా ధృవపరుస్తున్నాడు. అందుమూలముగ ఆయన అధికారము కూడా తెలియజేస్తున్నాడు. ఏ పాపములేని క్రీస్తుకు పాపమన్నింపు అవసరము లేదు. అందువలన, బప్తిస్మము, క్రీస్తును, ఆయన నిజ స్వరూపమును, అధికారమును ధృవీకరించే దేవుని ప్రక్రియ. ఏ విధముగానైతే క్రీస్తు బప్తిస్మము "దేవుని కుమారునిగ" ఆయన నిజస్వరూపమును తెలియజేస్తున్నదో అదే విధముగ మన బప్తిస్మము గూడ కేవలం పాపపరిహారమునకు మాత్రవే గాక మన నిజస్వరూపమును తెలియ జేస్తున్నది. దీని గురించే మాట్లాడుతూ పునీత పౌలు ఇలా అంటాడు. "క్రీస్తు యేసు నందు విశ్వాసము వలన మీరు అందరును దేవుని పుత్రులు. ఏలయన, క్రీస్తులోనికి జ్ఞానస్నానము పొందిన మీరు అందరును క్రీస్తును ధరించి ఉన్నారు" (గలతీ 3,26-27).

**సశేషం.....**



# పునీత మరియ గోరెట్టి

**(ఇటలీ దేశ కన్య, వేదసాక్షి, పరిశుద్ధతకు మాతృక, పిల్లల పాలక పునీతులు (క్రీ॥శ॥ 1890 – 1902)**

బాల్యదశలోనే పవిత్రతకు మారు పేరుగా జీవించి, తన ప్రాణాన్ని అర్పించిన ఆధునికయుగ వేదసాక్షి అయిన మరియ తెరేసా గొరెట్టి గారిని ఇరవైయ్యో శతాబ్దపు పునీత ఆగ్నేసమ్మ గారని పిలువవచ్చు. మరియు ఇటలీలోని కొరినాల్డో ప్రాంతంలోని అంకోనా గ్రామంలో 1890 అక్టోబరు 16వ తేదీన ఉద్భవించారు. లూయిస్ గొరెట్టి మరియు అస్సుంతమ్మలకుగల ఏడుగురు సంతానంలో మరియ మూడవ వారు. పేదకుటుంబం. తండ్రి వ్యవసాయం పొలాల్లో కార్మికుడుగా పనిచేసేవాడు. మరియ ఏనాడూ బడికి వెళ్లి చదువుకోలేదు. వీరి తల్లి కూడ పామరురాలే. అయినా గొప్ప దైవభక్తురాలు కావడం వల్ల కుటుంబంలో భయభక్తులు వెల్లివిరిసేవి. మరియ గారికి కూడ పూర్తిగా క్రైస్తవ సుగుణాలు అలవడ్డాయి. పైగా సత్యోపదేశ సంక్షేపాన్ని కంఠతా నేర్చుకున్నారు. మరియకు తొమ్మిదేండ్ల ప్రాయమప్పుడు వారి కుటుంబం రోమునగరానికి సమీపంలో ఉన్న 'నెట్టునో'కు ఉపాది కోసం తరలివచ్చారు. ఆ మరుసటి సంవత్సరం వారి తండ్రి లూయిస్ చలి మరియు దోమలు విరివిగా ఉన్న పొలాల్లో పనిచేయడం వలన కోలుకోలేని మలేరియా వ్యాధికి గురై స్వర్గస్తుడయ్యాడు. ఇక కుటుంబ పోషణ భారం అమాయకురాలైన వారి తల్లిపై పడింది. పోతే చిన్న పిల్లలకు పరామర్శింటం, ఇంట్లోని ఇతర పనుల్ని చక్కదిద్దుకోవడం తెలివిగల మరియ వంతైంది. వారి తల్లి వ్యవసాయ క్షేత్రంలో కూలి పని చేసేది.

అప్పటికి మరియ గొరెట్టి గారికి పదకొండేండ్లు వచ్చాయి. దివ్యసత్ప్రసాద రూపంలోని ప్రభువును తనలోకి స్వీకరించాలని చిరకాలవాంఛ వారిలో పెల్లుబుకుతోంది. అందుకోసం ప్రత్యేక ఆధ్యాత్మిక విదుల్ని నెరవేర్చింది. విధేయత, నమ్రత, పవిత్రతకు ప్రతిరూపంగా వారు జీవితాన్ని కొనసాగిస్తుండేవారు. పొరపాటున ఏదైన పాపం చేస్తే యేసు ప్రభుని సున్నిత హృదయాన్ని గాయపరచే వారిలో తాను ఒకదాన్ని అవుతానేమోనని లోలోపల గొప్ప పాపభీతి దైవ భయంతో నిండి ఉండేది. అయితే ప్రభువును సంతోష పెట్టేందుకు వారు పలురకాలుగా తోచిన జపత ప్రదాన క్రియలుతో ప్రయత్నించేవారు. వారు పాపసంకీర్తనం కోసం వెళ్లాలంటే ఏడుమైళ్లు నడచివెళ్లాలి. అయినా ఆనందంతో వెళ్ళివచ్చేవారు. అది తమ ఆధ్యాత్మిక బాధ్యతగా వారు ఆచరించేవారు. ఇట్టి వీరు 1902 మే నెలలో తమ ప్రథమ ప్రభుభోజనాన్ని లోకొన్నారు. తిరిగి జూన్ 6వ తేదీ ఆదివారంన రెండవ దివ్యసత్ప్రసాద ప్రభుని స్వీకరింప ఉవ్విళ్లూరారు.


మరియ గోరెట్టి గారు మకాం ఉంటున్న ఇల్లు రాయి, ఎర్రని ఇటుకలతో పేర్చబడి రెండంతస్తులుగా కట్టబడి ఉంది. భవనంకు కుడిప్రక్కగా మెట్లు నిర్మింపబడ్డాయి. జాన్ సెరినెల్లి మరియు ఆయన పంతొమ్మిదేండ్ల అలెగ్జాండరు క్రింద అంతస్తులో ఉండగా, మరియ గారి కుటుంబం పై అంతస్తులో ఉండేవారు. అయితే పదకొండేండ్ల బాలిక మరియ గారిపై కన్నుబడి వారిని చెరచాలని అప్పటికే రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు అలెగ్జాండరు. లేదు అలెగ్జాండర్! అది పాప కృత్యం. ఆ ఆలోచనే కూడదని తీవ్రంగా వ్యతిరేకించి, ధనానికి పేదలైనా గుణానికి కాదని బ్రతిమాలుకొంది. కాని తన దుష్టవాంఛను ఎలాగైనా తీర్చుకోవాలనే దుగ్ధతో అలెగ్జాండరు మూడవసారిగా ప్రయత్నంలో ఉన్నాడు. ఆ రోజు జూలై 5వ తేదీ శనివారము. మరియ తన చివరి చెల్లి తెరేసను ఆడిస్తూ పైమెట్లపై కూర్చుని అల్లిక పనిచేస్తూ ప్రార్థించుకుంటోంది. తెల్లవారితే ఆదివారం తన ద్వితీయ సత్ప్రసాద స్వీకరణకు సిద్ధపడుతోంది. ఇతర సోదరులు, సోదరీలు క్రింద ఆవరణలో గడ్డిబండివద్ద ఆడుకుంటున్నారు. మరియ గారి తల్లి అస్సుంత తోటి కార్మికులు అలెగ్జాండరు పొలంలో పనిచేస్తున్నారు. వారి కన్నుగప్పి అలెగ్జాండరు ఇల్లుచేరాడు. మధ్యాహ్నం 3 గం॥లు సమయం అది. ఎలాగైనా మరియను అనుభవించాలి లేక చంపేయాలి అని నిశ్చయించుకుని దుస్సాహస కోపంతో కత్తితో రంగప్రవేశం చేశాడు. మరియను లోనిగదిలోకి గుంజుకెళ్లాడు. కత్తి తీశాడు. మరియ ఇలా చేయకు అలెగ్జాండర్, ఇది పాపపు పని. దేవుడు నిన్ను శిక్షిస్తాడు. నీవు నరకానికి పోతావ్.. ఆగు అలెగ్జాండర్! అని ఆక్రోశించింది. విదిలిందించింది. సహించలేని ఆ కామంధుడు మరియ లేబ్రాయపు శరీరంపై పద్నాలుగు స్థలాలను పోలి పద్నాలుగు సార్లు కత్తితో కసిగా పొడిచాడు. పిమ్మట దిక్కుతోచక పారిపోయాడు. మరియ గారు తమ శరీరాన్ని ప్రధాన ద్వారం వరకు ఈడ్చుకుంటూ వచ్చి మెల్లని స్వరంతో సహాయంకై కేకలు వేసింది. ఎవరో ఒకరిని వినబడింది. అందరూ పరుగెత్తుకొచ్చారు. తల్లి అస్సుంత బిడ్డను ఒడినిడుకొని ఏమైందని ప్రశ్నించింది. అలెగ్జాండరు నిర్వాకం అంతా మరియ చెప్పడంతో వారంతా ఆ హంతకున్ని హతమార్చాలని ప్రత్నించారు. కాని అతడు తృటిలో తప్పించుకున్నాడు. మరియ గారికి ప్రాథమిక చికిత్స చేసి రక్తం అధికంగా పోకుండా గుడ్డలతో కట్లుకట్టి 'నెట్టునొ' పట్నంలోని ఆసుపత్రికి తరలించారు.

వైద్యులు గాయాలకు కుట్లువేశారు. కాని రక్తస్రావం ఆపలేకున్నారు. వారిని బ్రతికించడం కష్టం అని తేల్చిచెప్పారు. కడపటి సాంగ్యంకై పిలువనంపిన గురువు రానేవచ్చారు. శనివారం అర్థరాత్రి దాటింది. 1902వ సంవత్సరము జూలై 6వ తేదీ ఆదివారం ప్రవేశించింది. మరియ మెల్లగా కండ్లు తెరిచారు. గురువు అభ్యర్థనపై మరియ "నేను ఆ హంతకున్ని క్షమిస్తున్నాను. మన్నిస్తున్నాను. అతని పాప ప్రాయశ్చిత్తంకై ప్రార్థిస్తున్నాను. దేవుడు కూడా అతన్ని మన్నింతురు గాక!" అని తల్లివైపు చూచి "అమ్మా! ఏడవకు, నేను పరిశుద్ధంగా ఉన్నాను. శరీరాన్ని ఇంకా ముక్కలు ముక్కలుగా నరికినా కూడ నేను ఎన్నడూ పాపం చేయను" అని లేని చిరునవ్వు పెదాలపైకి తెచ్చుకుని ప్రాణాలు విడిచారు. పరిమళ పుష్పంలాంటి వారి ఆత్మ ప్రభువు పాదాల చెంత వాలింది. రెండవ సారి దివ్యసత్ప్రసాదం తీసుకునే సమయంలో ప్రభునే ముఖాముఖి దర్శించారు. ఈ బాలవేదసాక్షి.

అనంతరం హంతకుడు అలెగ్జాండరు 29 ఏండ్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలు జీవితంలో

ఎంతో పశ్చాత్తాపపడ్డాడు. పరివర్తన చెందాడు. దైవ చిత్తం వలన పరిశుద్ధుడయ్యాడు. అట్టి సమయంలో మరియగొరెట్టి గారు స్వర్గం నుండి వచ్చి అలెగ్జాండరుకు దర్శనమై వారిరువురి పరిశుద్ధతకు గుర్తుగా పుష్ప గుచ్చానిచ్చి అదృశ్యమయ్యారు. ఇక జైలు శిక్ష ముగించుకొని అలెగ్జాండరు విడుదలయ్యాక అస్సుంత గారి మన్నింపుకై ప్రతిమాలుకున్నాడు. ఒక మఠాశ్రమంలో కాపలావానిగా కుదిరి తన నేరానికి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. మరియ గారి పుణ్య జీవితానికి ధన్యతపట్ట పునీత పట్టకు ప్రధాన సాక్షిగా వినమ్రులై నిలిచాడు. 1950 జూన్ 25న 2వ పయస్ పోపుగారు మరియ గొరెట్టి గారిని పునీతురాలుగా ప్రకటించడంతో యావత్ క్రైస్తవ విశ్వాసులు హర్షాతి రేకంతో కీర్తించారు. ఆ సమయంలో పాపుగారు "మరయ గొరెట్టి పేలవమైన దుర్బలురాలు కాదు. గొప్ప సాహసనాయిక. వారు కత్తికి జడవలేదు. కాని పాపానికి భీతిల్లారు". అని కొనియాడారు. ఈ ఉత్సవానికి ప్రజలతో పాటు వృద్ధురాలును సాక్షికంగా పక్షవాతానికి గురైన మరియ గొరెట్టి గారి మాతృమూర్తి అస్సుంత గారును, వారి పిల్లలును బంధుమిత్రులును ఒక పునీతు రాలిని చంపిన పరివర్తన ఘనుడు అలెగ్జాండరు వారి తాలూకు విశ్వాసులును హాజరు కావడం విశేషం. పైగా విశాల పునీత పేతురు బసిలికా లోపల కాకుండా అతిపెద్ద విస్తీర్ణం గల వెలుపల ఈ ఉత్సవం వేదిక ఏర్పాటు కాబడడం మరో క్రొత్త విశేషం. వీరు నివసించిన 'నెట్టునొ' దేవాలయంలో మరియ గొరెట్టి గారి సుందర సుమనోహర స్వరూపం అమర్చబడి గౌరవింపబడి ప్రతి ఏడాది జూలై 6న వారి మోక్ష ప్రాప్తిదినాన ఉత్సవాలు జరుపబడుతున్నాయి. వీరిని పరిశుద్ధతకు మాతృకయనీయు పిల్లలకు పాలక పునీతులుగా శ్రీసభ ఏర్పరచింది. మరియ అనగా ఏలినరాలు, యజమానురాలు గౌరవప్రదాయిని అని అర్థం.

## ప్రార్థనాంజలి ప్రార్థన పుస్తకము




ఈ ప్రార్థనా పుస్తకము కుటుంబంలోని ఒక అమూల్య నిధిగా పరిగణించి దీనిని ఉపయోగించుకొని, ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం కృషి చేయండి. ఇందులోని మొదటి భాగంలో అందరు నేర్చుకోవాల్సిన ప్రాథమిక ప్రార్థనలున్నాయి. రెండవ భాగంలో, విశ్వాసులందరు తెలుసుకోవాల్సిన విశ్వాస సత్యాలు కనిపిస్తాయి. ఈ సత్యాలను అందరు శ్రద్ధగా చదివి నేర్చుకోవాలి. మూడవ భాగంలో వివిధ సందర్భాల కొరకు ప్రార్థనలు కలవు. ప్రతిదినం కుటుంబంలో ప్రార్థించాల్సిన ప్రార్థనలు నాలుగవ భాగంలో ఉన్నాయి. తపస్సు కాలంలోని శుక్రవారాల్లో సిలువ మార్గము చెప్పడానికి వీలుగా ఐదవ భాగంలో సిలువ మార్గం ముద్రించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయ మిత్రునిగా భావించి ఎల్లప్పుడూ ప్రార్థనా శక్తితో జీవించే అలవాటును స్వంతం చేసుకోండి.

**ప్రతులకు మమ్ములను సంప్రదించండి.**

# శుభవచనం బైబిల్ క్విజ్

**విలాప గీతాలు 1-5 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.......................విచారణ .............................

ఫోన్ నెంబర్.................................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

1) మేము ......................................................... చేసి నాశము తెచ్చుకొంటిమి.

2) ప్రభువు ...................................................... శాశ్వతముగా పరిత్యజింపడు.

3) ...................................................... ఘోరవ్యాధను అనుభవించుచున్నది.

4) కుమ్మరి చేసిన ...................................................... సమానముగా నెంచిరి.

5) అతడు మీ దోషములను ........................................................ చేయును.

6) మా హృదయలలో ............................................................ అంతరించెను.

7) నీ సింహాసనము ......................................................... నిలుచును.

8) ఆ నగర పౌరులు ...................................................... కొరకు అలమటించుచున్నారు.

9) ప్రభూ నీవు నా ............................................................ గుర్తింపుము.

10) గోనే తాల్చి ..............................................., ................................... చల్లుకొనిరి.

11) వారిని శపించి .................................................... చేయుము.

12) నా ............................................... ఏటి వలె ఎడతెగక ప్రవహించుచును ఉండును.

13) నీవు రేయి ప్రతి జామున లేచి ...................................................... మొరపెట్టుము.

14) ప్రభువు పై నుండి ..................................................... పంపెను.

15) నీ హృదయము విప్పి .................................................... ఎదుట మనవి చేయుము.

16) ఆయన నా చుట్టు ..................................................... వేసెను.

17) నీవు మమ్ము లోకములోని ప్రజలకు ......................................................... చేసితివి.

18) నీల ....................................................... వలె ప్రకాశించెను.

19) ప్రభువు ప్రేమ ...................................... లేదు. అతని ............................ సమసిపోలేదు.

20) మనము మన ........................... పరిశీలించి చూచుకొని ......................వద్దకు తిరిగి వత్తుము.

21) మనము .......................................... సమాయము కొరకెదురు చూచితిమి.

22) ............................................. లేక సియోను చేతులు చాపుచున్నది.

23) ధర్మశాస్త్రమును ..................................................... లేరాయెను.

24) తన్ను ............................... తన్ను వెదకు వారికి .................................. మేలు చేయును.

25) ప్రభువనుమతి లేనిదే ఎవరును .............................................. జరుపజాలరు.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ ఫిబ్రవరి నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: బారూకు గ్రంథం 1-6 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"దయామయులు ధన్యులు వారు దయను పొందుదురు" (మత్తయి 13,8-9). యేసు ప్రభువు చూపిన కారుణ్యముతో రక్షింపబడిన మనం మన తోటిసోదరి సోదరులతో కారుణ్య పూర్వకంగా వర్తించాలి. ఈ సందేశమును మనకందిచే తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఫిబ్రవరి నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**"నీవు పరమ పవిత్రుడవు. యిస్రాయేలీయుల స్తుతులనెడు సింహాసనము మీద ఆసీనుడవై ఉండువాడవు" (కీర్తన 22,3).**

**"త్రిలోకముల యందలి ప్రతి జీవిని జలచరములన్నిటిని సృష్టియందలి జీవకోటిని అంతటిని నేను వింటిని వారు ఇట్లు పాడుచుండిరి. 'సింహాసనాసీనునకు, గొఱ్ఱెపిల్లకు స్తుతి గౌరవము, వైభవము, ప్రాభవము శాశ్వత మగును గాక ఆమెన్" (దర్శన 5,13).**

**ప్రియమైన చిన్న బిడ్డలారా!**

మన యేసయ్యకు చిన్నబిడ్డలంటే చాలా ఇష్టం అందుకే ఆయన అంటున్నారు చిన్న బిడ్డలను నా యొద్దకు రానిండు అని, మరి మన యేసయ్యకు ఏమి ఇష్టం ఆయనను మనం స్తుతించాలి. స్తుతుల ఆసనం మీద ఆయన కూర్చుంటారు. హృదయ పూర్వకంగా దేవుడు చేసిన కార్యాలకు మనం కృతజ్ఞత చెప్పాలి. కృతజ్ఞత పాడాలి. మనం పవిత్ర గ్రంథములో వింటున్నాము. పరలోకంలో దూతల పనేంటి హాయిగా "హల్లెలూయా" గానం ఆలపించటం. మనల్ని సృష్టించి నందుకు స్తోత్రం. మనల్ని తన ప్రాణాన్ని బలిగా ఇచ్చి రక్షించినందుకు దేవుని గొఱ్ఱెపిల్లకు స్తోత్రం. మనల్ని నడిపిస్తున్న పవిత్రాత్మకు స్తోత్రం. మనం దేవుని ఎంత ఎక్కువగా స్తుతిస్తామో అంత ఆశీర్వదింపబడతాము. దేవుడు స్తుతించే పెదవులను పవిత్ర పరుస్తాడు. మన హృదయంలోనే కూర్చుంటారు. స్తుతిస్తే మనం ఆశీర్వదింపబడతాము. స్తుతులను వినేవారు ఆశీర్వదింప బడతారు. మన గృహాలకు మంచి జరుగుతుంది. భూలోకంలో ఉన్న యేసయ్య దూతలు చిన్న పిల్లలే కాబట్టి మరి మనం పాడుదాం.

"స్తుతులు మధ్య నివసించు దేవదేవుడా
నీకే స్తుతి మహిమ ఆరాధన...... ఆరాధన"



# క్రీస్తుతో స్నేహం

స్నేహం అనేది జీవితపు బహుమానాలలో దేవుడిచ్చే ఒక గొప్పవరం. మన స్నేహితుల ద్వారా దేవుడు మనలను శుద్ధీకరించి, పరిపూర్ణతవైపు నడిపిస్తారు. కష్ట సమయాల్లో కూడా మన పక్షాన ఉండే విశ్వసనీయులైన స్నేహితులు దేవుని ప్రేమకు, ఆయన కోమలత్వానికి, మనకు ఉపశమనం కలిగించే ఆయన ఉనికి ప్రతిబింబం. మన స్నేహపూరిత అనుభవం ఇతరుల పట్ల శ్రద్ధ చూపేలా మనకు సౌకర్యవంతంగా ఉండి ఒంటరితనం నుండి బయటపడి, ఇతరులతో మన జీవితాలను పంచుకోవటాన్ని నేర్పిస్తుంది. ఆ కారణంగా, "స్నేహితునికి వెలకట్టలేము" అతని విలువ అన్నిటిని మించినది (సీరా 6,15).

స్నేహం చాలా ప్రాముఖ్యమైనది. అందుకే యేసు తనను తాను ఒక స్నేహితుడని పిలుచుకున్నారు. "ఇక మీదట నేను మిమ్ములను దాసులని పిలువక, స్నేహితులని పిలిచెదను" (యోహాను 15,15). పునరుత్థాన జీవిత ఆనందాన్ని, మహిమను, ఆయన ఆస్వాదిస్తుండగా మనవంతుగా, ఆయన రాజ్యాన్ని ఈ లోకంలో నిర్మించటంలో, ఆయన సందేశాన్ని వెలుగును, ప్రేమను ఇతరులకు పంచి సాయపడాలి (యోహాను 15,16). "వచ్చి చూడుడు" అని యేసు ఆహ్వానించగ, "వారు వెళ్ళి ఆయన నివాస స్థలమును చూచి, ఆనాడు ఆయనతో గడిపిరి" (యోహాను 1,39). ఆ ఊహించని ప్రగాఢ అనుభూత సత్యాన్ని వదలి ఆయనను అనుసరించేలా చేసింది.

యేసుతో స్నేహం విడదీయలేనిది. కొన్నిసార్లు ఆయన మౌనంగా ఉన్నట్లు అనిపించినా, ఆయన ఎప్పుడూ మనలను విడనాడరు. మనకు అవసరమైనపుడు, తనను తాను బయలు పరచుకొనును (యిర్మీయా 29,14). ఎచ్చటికి వెళ్ళినా ఆయన మన పక్షాన ఉంటారు (యెషయా 1,9)

మనకు ప్రియమైన మిత్రునితో మన నిగూఢ రహస్యాలన్నీ పంచుకుంటాం. అలాగే యేసుతో కూడా మన నిగూఢ రహస్యాలన్నీ పంచుకోవాలి. యేసు తన గొప్ప తనాన్ని మన ప్రశంసించి, ఆయనకు చేరువయ్యేలా ఆకర్షిస్తారు. క్రైస్తవత్వం కొన్ని సత్యాల సముదాయం కాదు. అనుసరించవలసిన నియమాలు లేదా నిషేదాజ్ఞల పట్టిక కాదు. ఆ విధంగా చూస్తే మనం నిరుత్సాహానికి గురవుతాం. క్రైస్తవత్వం అంటే క్రీస్తు.

శ్రీసభలో ఉన్న యవ్వనస్తులందరినీ యేసు ఒకే కలలో, ఒకే చోటకు చేర్చుతారు. "అది ఒక గొప్ప కల. అందరికీ స్థానం ఉన్న కల. ఆ కల కోసమే యేసు సిలువపై తన ప్రాణం ధారపోశారు. దాని కొరకే పెంతకోస్తు దినాన పరిశుద్ధాత్మ మానవులందరిపై అగ్ని రూపంలో విచ్చేసింది. మనకు కూడా ఆ అగ్ని ఇవ్వబడిన దెందుకంటే తద్వారా వృద్ధి చెందుటకు కొరకు. ఆ కల పేరే యేసు.

యేసు రాజు
ఉట్నూరు

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త


2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


యాకోబుతో పాటు కుటుంబీకులు ఐగుప్త చేరారు
నాన్నా !
ఈ చివరి దశలో నిన్ను చూస్తున్నాను.
ఇక ప్రశాంతంగా చచ్చిపోతాను.







నూటపది సంవత్సరాల తరువాత జోసఫ్ మరణించాడు. అతని గుర్తులతో అతడు శవాన్ని సుగంధ ద్రవ్యాలతో ఒక శవపేటికలో ఉంచారు. యాకోబుతో వచ్చిన ఇశ్రాయేలీయులు పెరిగి, క్రొత్త ఫరోల బాధలకుగురయి, బానిసలయ్యారు. వారు యెహోవాకు మొరపెట్టుకున్నారు. యెహోవా ప్రతినిధిగా "మోసెస్" వచ్చాడు

తదుపరి కథ................

# మోసెస్

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**యిర్మీయా గ్రంథము 27-52అధ్యాయాలు**

1) ప్రజలగుదురు, దేవుడు (32,38)
2) వితంతువులను (49,11)
3) శాశ్వతమైన (50,5)
4) సర్వశక్తిమంతుడనైన (51,5)
5) ప్రాణములతో (45,5)
6) యిస్రాయేలు (28,14)
7) కార్యములు (29,23)
8) జెఫన్యా (29,29)
9) ఉత్తర (31,8)
10) విముక్తిని, కరుణ (33,26)
11) కుటుంబమును (38,17)
12) ప్రభువునైన (39,17)
13) అనాతోతు (32,7)
14) బబులోనియా (34,2)
15) బెత్లేహేము (41,17-18)
16) యాకోబు, భయపడకుడు (46,27)
17) దేవుడనైన (32,27)
18) రేయింబవళ్లతో (33,20)
19) పూర్ణ హృదయముతో (48,10)
20) పేరు (51,19)
21) ప్రభుడనైన (51,50)
22) చెర (29,14)
23) బంగారు (29,11)
24) పరదైవములను (35,15)
25) ప్రభువు (46,10)

**వచ్చే నెల పాఠ్యాంశం: బారూకు గ్రంథం 1-6 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com